
8&9
నమస్తే తెలంగాణ
హైదరాబాద్,
ఆదివారం 12
నవంబర్ 2023





మియాపూర్ నిజాంపేట మధ్య లింకు రోడ్డు

## దశల వారీగా అందుబాటులోకి..

హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌ఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో మొత్తం 66 లింకు రోడ్ల నిర్మాణ పనులను దశల వారిగా చేపట్టి అందుబాటులోకి తీసుకువస్తున్నారు. మొదటి దశలో రూ.313.65 కోట్లతో 22 లింకు రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. రెండవ దశలో రూ.232.62 కోట్ల వ్యయంతో కొత్తగా 13 చోట్ల లింకు రోడ్ల నిర్మాణం పనులను ప్రారంభించారు. ఒకవైపు రెండవ విడత పనులు శరవేగంగా జరుగుతుండగానే మూడవ విడత పనులు పురోగతిలో ఉన్నాయి. ఇప్పటి వరకు అత్యధిక శాతం గ్రేటర్ పరిధిలోనే ఈ లింకు రోడ్ల నిర్మాణం జరుగుతోంది. మొత్తంగా ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించి, ప్రయాణ దూరాన్ని, సమయాన్ని ఆదా చేసేందుకు అనువుగా నగర వ్యాప్తంగా స్లిప్‌రోడ్లు, లింకు రోడ్లను నిర్మిస్తున్నారు. రోడ్ల నిర్మాణానికిగానూ జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు భూ సేకరణ పూర్తి చేస్తుండగా, హెచ్‌ఆర్‌డీసీఎల్ విభాగం అధికారులు రహదారుల నిర్మాణ పనులను కొనసాగిస్తున్నారు. ఈ లింకు రోడ్ల నిర్మాణాలు పూర్తయి అందుబాటులోకి రావడం ద్వారా ప్రధాన రహదారుల వెంబడే కాకుండా కొత్తగా అభివృద్ధి చేసిన లింకు రోడ్ల వెంబడి, అంతర్గత రహదారుల పొడవునా భూముల ధరలు పెరగడంతో పాటు వాణిజ్య కార్యకలాపాలు గణనీయంగా పెరిగాయని స్థానికులు చెబుతున్నారు.

## శరవేగంగా ల్యాంకోహిల్స్-ఓఆర్‌ఆర్ లింకు రోడ్డు..

జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 45 నుంచి రాయదుర్గం, మణికొండ, ల్యాంకోహిల్స్ మీదుగా నానక్‌రాంగూడ ఔటర్ రింగు రోడ్డు వరకు ప్రతిపాదించిన లింకు రోడ్డు నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో ఇప్పటికే రోడ్ నం.45 నుంచి రాయదుర్గం మల్కంచెరువు మీదుగా మణికొండ చిత్రపురి వరకు నిర్మాణం పూర్తయి అందుబాటులోకి రావడంతో వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. మిగతా భాగమైన ల్యాంక్ హిల్స్ నుంచి ఓఆర్‌ఆర్ వరకు ఉన్న లింకు రోడ్ల పనులు చురుగ్గా జరుగుతుండగా, రెండు నెలల వ్యవధిలోనే ఇది పూర్తవుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

రాయదుర్గం నుంచి జూబ్లీహిల్స్ రోడ్ నం. 45ను కలుపుతూ...

## ట్రాఫిక్ సమస్యలకు ఫుల్‌స్టాప్..

గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ జంక్షన్ నుంచి ఐఎస్‌బీ మీదుగా ఫైనాన్సియల్ డిస్ట్రిక్ వెళ్లే ప్రధాన రహదారిలో టీఎన్‌జీవో కాలనీకి వెళ్లేలా విశాలమైన లింకు రోడ్డు నిర్మాణం పూర్తయి రాకపోకలు సాఫీగా సాగుతున్నాయి. ఐటీ కారిడార్‌లో అత్యంత రద్దీ కలిగిన ప్రాంతాల్లో ఫైనాన్సియల్ డిస్ట్రిక్‌లోని విప్రో సర్కిల్ ఒకటి. ఇక్కడి నుంచి నానక్‌రాంగూడ, గోపన్‌పల్లి, కోకాపేట, గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ వైపు వెళ్లాలంటే వాహనదారులు నిమిషాల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఐఎస్‌బీ తర్వాత ఉన్న మైక్రో సాఫ్ట్ ప్రధాన కార్యాలయం పక్క నుంచి కొత్తగా హైటెన్షన్ విద్యుత్ లైన్ల కింద కొత్తగా విశాలమైన రహదారిని నిర్మించారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణం పనులు పూర్తి కావడంతో వాహనాల రాకపోకలకు అనుమతులిచ్చారు. దీంతో ఇప్పటి వరకు టీఎన్‌జీవో కాలనీ నుంచి గోపన్‌పల్లి వెళ్లే రహదారిలోని క్యాసిటీ వరకు వెళ్లి అక్కడి నుంచి విప్రో సర్కిల్‌కు రావాల్సి ఉంటుంది. ఈ ప్రయాణంలో సుమారు 2 కి.మీ దూరం చుట్టూ తిరిగి రావాల్సి వచ్చేంది. తాజాగా అందుబాటులోకి వచ్చిన లింకు రోడ్డు టీఎన్‌జీవో కాలనీ నుంచి నేరుగా ఐఎస్‌బీ రోడ్డుకు కలిసేలా లింకు అందుబాటులోకి రావడంతో ఆ కాలనీ వాసులు ఊరట చెందుతున్నారు. విప్రో సర్కిల్ నుంచి గౌలిదొడ్డి, గోపన్‌పల్లి, తెల్లాపూర్ మీదుగా కొల్లూరు వెళ్లేందుకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గాయి.


గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ నుంచి ఐఎస్‌బీకి వెళ్లే లింక్ రోడ్డు

## టీ హబ్ నుంచి పాత ముంబయి హైవే..

రాయిదుర్గం నాలెడ్జ్ సిటీ నుంచి గచ్చిబౌలి-షేక్‌పేట (పాత ముంబయి హైవే)ను కలుపుతో 120 అడుగుల వెడల్పు కొత్త లింకు రోడ్డును నిర్మించారు. రాయిదుర్గం బయోడైవర్సిటీ జంక్షన్ పక్కన ఉన్న భారీ కొండ ప్రాంతాన్ని తొలుస్తూ విశాలమైన రహదారిని నిర్మించారు. దుర్గం చెరువు మీదుగా, ఇనార్బిట్ మాల్ నుంచి, మైండ్ స్పేస్ రహేజ్ ఐటీ పార్కు, ఐకియా కూడలి నుంచి వచ్చే వాహనాలన్నీ నాలెడ్జ్ సిటీ మీదుగా రాయదుర్గం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పాత ముంబయి హైవేను కలిసేలా నిర్మాణం చేపట్టారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఐటీ కంపెనీలు, నివాస భవనాలకు తోడు కొత్తగా పదుల సంఖ్యలో బహుళ అంతస్థుల వ్యాపార, వాణిజ్య భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ఇక్కడ నుంచి వచ్చే ట్రాఫిక్ ఒత్తిడి బయోడైవర్సిటీ జంక్షన్ మీద పడకుండా మైహోం భూజ, కొత్తగా ప్రారంభోత్సవం జరుపుకుంటున్న టీ హబ్ భవనం ఎదురుగా 120 అడుగుల వెడల్పుతో ఈ లింకురోడ్డును నిర్మించారు.


టీహబ్ నుంచి రాయదుర్గం వైపు..

## లింకు రోడ్లతో సరికొత్త అధ్యాయం

శివారు ప్రాంతాలలో పట్టణీకరణకు లింకు రోడ్లు ఎంతో అనుకూలంగా మారుతున్నాయి. భవిష్యత్తు అవసరాలను గుర్తించి విశాలమైన రోడ్లను నిర్మిస్తుండడంతో ఎంతటి ట్రాఫిక్ రద్దీనైనా తట్టుకునేలా ఈ లింకు రోడ్లు వస్తున్నాయి. సిటీ లోపల నుంచి అనుసంధానమే కాకుండా బయట ప్రాంతాలకు చేరుకునేందుకు ఈ లింకు రోడ్లన్నీ ఎంతో దోహదపడుతున్నాయి. మెట్రో నగరాల్లోనే ఈ లింకు రోడ్లు సరికొత్త పట్టణ ప్రణాళికగా పట్టణ ప్రణాళికా నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులకు ప్రత్యామ్నాయ రహదారులు చాలా అవసరం ఉన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించి వాటికి అధిక ప్రాధాన్యతనిచ్చి వివిధ దశల్లో నిర్మాణం చేపట్టింది.


నూతనంగా నిర్మించిన లింక్ రోడ్డు

# దూరం తగ్గింది.. ప్రయాస తప్పింది

## లింకు రోడ్లతో మారిన నగర రోడ్ల దశ

తొమ్మిదిన్నరేండ్లలో 133 చోట్ల లింకుల రోడ్లకు ప్రతిపాదనలు

5 ప్యాకేజీల్లో 66 చోట్ల లింకు రోడ్ల నిర్మాణం

రూ.1904 కోట్లతో హెచ్‌ఆర్‌డీసీఎల్ నిర్మాణ పనులు

దశల వారిగా అందుబాటులోకి వస్తున్న లింకు రోడ్లు

కోర్ సిటీతో పాటు శివారు మున్సిపాలిటీల్లో ట్రాఫిక్ సమస్యలకు చెక్

సిటీబ్యూరో, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ) : విశ్వనగరంగా మారుతున్న హైదరాబాద్ మహానగరంలో పెరుగుతున్న జనాభా, జన సాంద్రతను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం కొత్త రోడ్ల నిర్మాణం, ఉన్న రోడ్ల పరిరక్షణ, లింకు రోడ్లకు వేర్వేరుగా ప్రణాళికలతో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నది. ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించి, ప్రయాణ దూరాన్ని, సమయాన్ని ఆదా చేసేందుకు అనువుగా గ్రేటర్‌తో పాటు శివారు మున్సిపాలిటీలలో పెద్ద ఎత్తున లింకు రోడ్లను నిర్మిస్తున్నారు. రూ. 1094 కోట్లతో హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హెచ్‌ఆర్‌డీసీఎల్) లింకు రోడ్లను అభివృద్ధి చేస్తూ ట్రాఫిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుతోంది. నగర వ్యాప్తంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుకుండా ఉండేందుకు 133 చోట్ల లింకు రోడ్లను నిర్మిస్తే ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందని ప్రభుత్వం గుర్తించింది. అందులో భాగంగా అత్యంత ప్రాధాన్యత కలిగిన రోడ్లను మొదటగా గుర్తించి దశల వారిగా నిర్మాణం పనులు చేపట్టి పూర్తి అందుబాటులోకి తీసుకువస్తోంది. అలా మొత్తం 5 దశల్లో మొత్తం 66 చోట్ల లింకు రోడ్లను నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగానే మొదటి దశలో రూ. 313.65 కోట్లతో 22 లింకు రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. ఇందులో ఎక్కువ శాతం వెస్ట్‌జోన్‌లోనే ఉండగా..ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్‌కు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ క్రమంలోనే కోర్ సిటీలోనూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫ్లైఓవర్లు ఒక్కటే మార్గం కాదని భావించి లింకు రోడ్ల సాహసోపేతమైన నిర్ణయం మంత్రి కేటీఆర్ తీసుకున్నారు. ఒక్క ఫ్లై ఓవర్‌కు పెట్టే ఖర్చులో నాలుగు లింకు రోడ్లు.. అందులో తక్కువ ఖర్చు కావడంతో ఈ దిశగా అడుగులు వేశారు. శివారు మునిసిపాలిటీల్లో పనులు పట్టాలెక్కగా..మిగిలిన చోట టెండర్ దశలో ఉన్నాయి. కొత్తూరు, శంషాబాద్, బడంగ్‌పేట, ఇబ్రహీంపట్నం, దమ్మాయిగూడ, జవహర్‌నగర్, నాగారం, పోచారం, బండ్లగూడ జాగీర్, ఘట్‌కేసర్ మున్సిపాలిటీలు ఉన్నాయి. కోర్ సిటీలో ప్రసుత్తం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని, అలాంటి పరిస్థితి శివారు ప్రాంతాల్లో తలెత్తకుండా రోడ్డు మార్గాలను అభివృద్ధి చేసే ప్రణాళికలను సిద్ధం చేసింది. వచ్చే 50 ఏళ్ల వరకు ఎలాంటి ట్రాఫిక్ చిక్కులు లేకుండా సాఫీగా సాగిపోయేలా నగరంలో రోడ్ నెట్ వర్క్‌ను కొత్తగా అందుబాటులోకి తీసుకువస్తున్నారు.



| కారిడార్ ప్యాకేజీ -1 | మిస్సింగ్ రోడ్ అభివృద్ధి (కిలోమీటర్లు) | అంచనా వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|
| బాపుఘాట్ బ్రిడ్జి నుంచి పీ అండ్ టీ కాలనీ ఈసీ రివర్ పక్కన | 2.10 | 26.00 |
| కొత్తూరు రైల్వే క్రాసింగ్ నుంచి కుమ్మరిగూడ | 2.60 | 32.00 |
| కొత్తూరు వై జంక్షన్ నుంచి వినాయక్ స్టీల్ (ఎన్‌హెచ్ 44) | 1.50 | 18.00 |
| శంషాబాద్ బస్టాప్ నుంచి ఓయాసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ (రాళ్లగూడరోడ్) | 4.00 | 48.00 |
| శంషాబాద్ రైల్వే క్రాసింగ్ నుంచి దర్మగిరి రోడ్ | 5.00 | 60.00 |
| తొండుపల్లి నుంచి ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్ (శంషాబాద్ యుఎల్‌బి) | 3.00 | 36.00 |
| గొల్లపల్లి ఎన్‌హెచ్ నుంచి ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్ (పెద్ద గోల్కొండ) | 7.00 | 84.00 |
| | 25.2 | 304 |


ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో లింకు రోడ్డు

### ప్యాకేజీ-2లో చేపట్టనున్న పనుల వివరాలు

| కారిడార్ | మిస్సింగ్ రోడ్ అభివృద్ధి (కిలోమీటర్లు) | అంచనా వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|
| ఆర్‌సీఐ క్రాస్‌రోడ్ టై ఎయిర్‌పోర్టు హోటల్ నుంచి శ్రీశైలం హైవే | 2.60 | 32.00 |
| మల్లాపూర్ క్రాస్ రోడ్ నుంచి కుర్మల్ గూడ(బడంగ్‌పేట) | 3.20 | 38.00 |
| కుర్మల్ గూడ నుంచి నాదర్‌గూల్ | 3.30 | 40.00 |
| బడంగ్‌పేట మెయిన్‌రోడ్ నుంచి తుర్కయాంజల్ వయా రామాలయం నాదర్‌గుల్ | 3.80 | 46.00 |
| అంబేద్కర్ జంక్షన్ నుంచి అక్టోపస్ (ఇబ్రహీంపట్నం) | 5.00 | 60.00 |
| ఇంజాపూర్ రోడ్ నుంచి మంగునూర్ రోడ్ | 2.00 | 24.00 |
| తొర్రూర్ నుంచి నాగార్జున సాగర్ రోడ్ | 1.60 | 20.00 |
| ఇన్నర్ రోడ్ నుంచి డీఎల్‌ఆర్ఎల్ కాలనీ (వయా టీకేఆర్ కాలేజీ రోడ్) | 1.80 | 22.00 |
| వనస్థలిపురం రోడ్ నుంచి ఓల్డ్ హయత్‌నగర్ (వయా సాహెబ్‌నగర్ రోడ్) | 1.30 | 16.00 |
| బడంగ్‌పేట-నాదర్‌గుల్ మెయిన్‌రోడ్ నుంచి నాదర్‌గుల్ రోడ్ | 2.60 | 32.00 |
| | 27.20 | 330.00 |

| కారిడార్ ప్యాకేజీ -4 | మిస్సింగ్ రోడ్ అభివృద్ధి (కిలోమీటర్లు) | అంచనా వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|
| ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ స్కూల్ నుంచి కోకాపేట | 3.34 | 41.00 |
| చేవెళ్ల రోడ్ నుంచి రాధా రియాల్టీ కార్పొరేషన్ లి. | 1.50 | 18.00 |
| చేవెళ్ల రోడ్ 9బాలాజీనగర్) నుంచి రాధా రియాల్టీ | 0.62 | 8.00 |
| నార్సింగి అప్పా సర్వీస్ రోడ్ నుంచి రాధా రియాల్టీ(వయా మంత్రి యుపోరియా) | 1.23 | 15.00 |
| ఓఆర్‌ఆర్ సర్వీస్ రోడ్ నుంచి చేవెళ్ల రోడ్ వయా కిస్మత్‌పూర్ | 5.50 | 66.00 |
| వివేకానంద విగ్రహం కిస్మత్‌పుర నుంచి ఆర్‌అండ్‌బీ రోడ్ ప్రెస్టేజ్ విల్లా | 2.05 | 24.00 |
| హనుమాన్ టెంపుల్ , కైసర్‌నగర్ నుంచి మిథులా నగర్ (గాజులరామారం) | 3.00 | 36.00 |
| ఆమీన్‌పూర్ విలేజ్ నుంచి హెచ్‌ఎంటీ కాలనీ (మియాపూర్) | 1.50 | 18.00 |
| విఎన్‌ఆర్ కాలేజి బాచుపల్లి నుంచి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీ (నిజాంపేట) 2.30 | 28.00 | |
| ఎన్‌హెచ్-44 నుంచి ఇండస్ట్రియల్ ఏరియా నుంచి రాంరెడ్డి నగర్ వయా ఫాక్స్ సాగర్ 2.40 | 29.00 | |
| హనుమాన్ టెంపుల్ నుంచి అపర్ణ హిల్స్ పార్కు వయా గంగారం చెరువు | 1.20 | 14.00 |
| | 24.64 | 297.00 |

| కారిడార్ ప్యాకేజీ -5 | మిస్సింగ్ రోడ్ అభివృద్ధి (కిలోమీటర్లు) | అంచనా వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|
| రాజ్‌భవన్ రోడ్ నుంచి ఆర్‌అండ్ బీ గెస్ట్‌హౌజ్ బేగంపేట రైల్వే స్టేషన్ | 1.60 | 20.00 |
| ప్రకాశ్‌నగర్ నుంచి బ్రహ్మణవాడి రైల్వే ట్రాక్ వయా వాల్కిన్ పార్క్ | 0.52 | 24.00 |
| బైరాగిగూడ నుంచి నార్సింగి | 0.85 | 10.00 |
| దర్గా నుంచి ఎల్వీ ప్రసాద్ కంటి దవాఖాన (బండ్లగూడ జాగీర్) | 0.85 | 11.00 |
| ఫర్మిష్ హోటల్ నుంచి తారామతి/బారామతి వయా కేంద్రీయ విహార్ అపార్ట్‌మెంట్ న్యూ బ్రిడ్జి మూసీ | 2.50 | 30.00 |
| కుత్బుల్లాపూర్ రోడ్ నుంచి పైపులైన్ రోడ్ వయా గోదావరి హోమ్స్ | 0.29 | 3.00 |
| కుత్బుల్లాపూర్ రోడ్ పైపులైన్ వయా సెయింట్ అంటోనీ హైస్కూల్ వెన్నెలగడ్డ చెరువు | 0.72 | 8.00 |
| ఎన్‌సీసీ జంక్షన్ నుంచి అడిక్‌మెట్ ఫ్లైఓవర్ (ఓయూ కంపౌండ్ వాల్ అనుకుని) 1.20 | 16.00 | |
| ప్రగతినగర్ నుంచి మహదేవపురం వెటర్నరీ హాస్పిటల్ వయా ఎల్లమ్మబండ | 2.00 | 30.00 |
| | 10.53 | 152.00 |

### ఫేజ్ -3లో చేపట్టనున్న మిస్సింగ్ లింకు రోడ్ల వివరాలు ( 29 చోట్ల, 36.67 కిలోమీటర్లు/ రూ.491.490కోట్ల ఖర్చు)

| కారిడార్ | కారిడార్ ప్రాంతం | పొడవు (కి.మీటర్లలో) | అంచనా వ్యయం |
|---|---|---|---|
| 7 | చోట అంజయ్యనగర్ బస్టాప్ -రాంకీ టవర్స్-ఐఏజీ హాస్పిటల్ | 0.200 | 2.600 |
| 15 | చందానగర్ రైల్వేస్టేషన్ టూ వెంకటేశ్వర నగర్ లే అవుట్-వైశాలీనగర్ | 6.500 | 82.600 |
| 19 | కేపీహెచ్‌బీ ఫ్లై ఓవర్ నుంచి భరత్‌నగర్ రైల్వేస్టేషన్ గూడ్స్ షెడ్ వయా పైపులైన్ రోడ్ | 1.160 | 14.800 |
| 20 | ఐడీఎల్ చౌరస్తా సైబర్‌సిటీ సఫ్దార్ నగర్ వయా మైసమ్మలేక్ రైల్వే ట్రాక్ | 0.660 | 8.450 |
| 28 | ఖాజాగూడ మెయిన్‌రోడ్ టూ యూనివర్శిటీ వయా గ్రీన్ గ్రేస్ బిల్డింగ్ | 0.470 | 6.050 |
| 44 | రోడ్ నంబరు 45 నుంచి దుర్గం చెరువు | 1.600 | 20.400 |
| 45 | కూకట్‌పల్లి ఫేజ్-4 నుంచి స్లిప్‌రోడ్ | 0.250 | 3.240 |
| 46 | ఐడీఎల్ లింకు రోడ్ కనెక్టివిటి ఎన్‌హెచ్-65 నుంచి గ్రీన్ హిల్స్ రోడ్ | 2.530 | 32.200 |
| 50 | హైటెక్‌సిటీ ఫేజ్-2 నుంచి గచ్చిబౌలి-ఇనార్బిట్ రోడ్ | 0.560 | 7.200 |
| 60 | సనత్‌నగర్ ఇండ్రస్టియల్ ఎస్టేట్ నుంచి బాలానగర్ ఆర్‌యూబీ | 0.230 | 3.000 |
| 67 | స్టేట్ హోమ్స్ లింకు రోడ్ | 0.100 | 1.350 |
| 70 | కుత్బుల్లాపూర్ రోడ్ నుంచి పైపులైన్ రోడ్ యా సెయింట్ ఆంటోనీ హైస్కూల్ | 0.720 | 9.200 |
| 72 | రాజ్‌భవన్ రోడ్ టూ ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌజ్ బేగంపేట రైల్వే స్టేషన్ | 1.600 | 20.400 |
| 135 | హైటెక్‌సిటీ -ఇనార్బిట్ వయా దుర్గం చెరువు | 0.200 | 2.600 |
| - | ఎన్‌హెచ్-44 నుంచి ఇండస్ట్రియల్ ఏరియా వయా ఫాక్స్ సాగర్ | 2.400 | 30.550 |
| | హనుమాన్ టెంపుల్ టూ అపర్ణ హిల్స్ పార్క్ వయా గంగారం చెరువు | 1.200 | 15.300 |
| 40 | కారిడార్ 40 ప్రభుత్వ పాఠశాల నుంచి కోకాపేట ఓఆర్‌ఆర్ సర్వీస్‌రోడ్ | 3.340 | 42.500 |
| 55 | కారిడార్ 55 నుంచి బైరాగిగూడ నుంచి నార్సింగి | 0.850 | 10.800 |
| 57 | ఆమీన్‌పూర్ విలేజ్ టూ హెచ్‌ఎంటీ కాలనీ | 1.500 | 19.100 |
| 61 | టౌలిచౌకి ఎండీ లైన్స్-లంగర్‌హౌజ్ టూ హకీంపేట -జూబ్లీహిల్స్ | 0.360 | 4.600 |
| 78 | ఉస్మానియా యూనివర్శిటీ బైపాస్‌రోడ్ (ఎన్‌సీసీ గేట్ నుంచి ఓల్డ్ హయత్‌నగర్ రోడ్) | 1.200 | 15.300 |
| 106 | వనస్థలిపురం రోడ్ నుంచి ఓల్డ్ హయత్‌నగర్ రోడ్ వయా సాహెబ్‌నగర్ రోడ్ | 1.300 | 16.600 |
| 107 | డీఆర్‌డీఎల్ ఇన్నర్ రోడ్ వయా టీకేఆర్ కాలేజి రోడ్ | 1.800 | 23.000 |
| 120 | కిషన్‌బాగ్ రోడ్ (బ్రిడ్జి వద్ద) | 0.200 | 26.400 |
| 124 | బాపుఘాట్ బ్రిడ్జి నుంచి పీ అండ్ టీ కాలనీ ఈస్ట్ సైట్ | 2.100 | 26.700 |
| 129 | రాధా రియాల్టీ కార్పొరేషన్ రోడ్, పెబెల్ రోడ్ | 1.500 | 19.100 |
| 130 | రాధా రియాల్టీ రోడ్ బాలాజీ నగర్ నుంచి చేవెళ్ల రోడ్ | 0.620 | 8.000 |
| 131 | నార్సింగి టీఎస్‌పీఏ సర్వీస్ రోడ్ | 1.230 | 15.700 |
| | | 36.670 | 491.490 |